మెరుగైన వైద్య సేవలందించాలి

జ్యోతి క్లీనిక్‌లో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

- నిబంధనల ప్రకారమే క్లీనిక్‌లు నిర్వహించాలి
- జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్

మారుతీనగర్, ఏప్రిల్ 29: నిబంధనల ప్రకారమే క్లీనిక్‌లను నిర్వహించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. మెట్‌పల్లి పట్టణంలోని పలు క్లీనిక్‌లలో మంగళవారం ఆయన వైద్యాధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతి క్లీనిక్‌ను అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని, అనర్హులైన వైద్యులతో రోగులకు చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. క్లీనిక్‌ను మూసి వేయించి, నిర్వాహకులను స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. అనుమతి లేకుండా దవాఖానలు నిర్వహించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్‌రెడ్డి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పొడి చెత్తను బయట విక్రయిస్తే చర్యలు

పొడి వనరుల సేకరణ కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తున్న కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 29: పట్టణంలో సేకరించిన పొడి చెత్తను బయట విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మోహన్ సిబ్బందిని హెచ్చరించారు. పట్టణ శివారులోని పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని మంగళవారం ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, సేకరించిన చెత్త వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని ఇండ్లల్లో సేకరించిన పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించాలని సూచించారు. ప్రతి రోజు సేకరించిన పొడి చెత్త వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాగేశ్వర్‌రావు, శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ విష్ణు, ముజీబ్, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ భారతి చట్టంతో రైతులకు మేలు

మాట్లాడుతున్న విప్ లక్ష్మణ్‌కుమార్, పక్కన కలెక్టర్ సత్యప్రసాద్

పెగడపల్లి, ఏప్రిల్ 29: భూ భారతి చట్టంతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లిలోని రైతు వేదికలో మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అనంతరం పెగడపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కొనుగోళ్లు త్వరగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, నందగిరి విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, డీటీ లాస్యశ్రీ, ఏపీఎం సమత, ఆర్ఐలు శ్రీనివాస్, ఆంజనేయులు, జమున, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, తిరుపతి, భాస్కర్, ప్రశాంత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Anjamma Boddu D/o Narsaiah (Old name), H.No. 11-6-92, Sundaraiahnagar, town&mandal Sircilla, Rajanna Sircilla. My name is going to be changed as Anjali Boddu W/o Bandameedi Narsimlu (New Name)
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కథలాపూర్, ఏప్రిల్ 29: కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన బైకం గంగారాం (60) మంగళవారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... గంగారాం కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దవాఖానల్లో చికిత్స పొందినా నయం కాలేదన్నారు. దీంతో మనస్తాపం చెంది గ్రామ శివారులోని వరద కాలువ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గంగారాం కుమారుడు మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి ఒకరి మృతి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 29: మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం సాయక్కర్ (57) జీవనోపాధి కోసం జగిత్యాల పట్టణానికి వచ్చాడు. అంతర్గాం శివారులో మామిడి తోటలో మంగళవారం కాయలు తెంపేందుకు కూలీ పనికి వెళ్లాడు. చెట్టు ఎక్కి కాయలు తెంపుతుండగా కొమ్మ విరిగి కింద పడి పోవడంతో గాయాలయ్యాయి. జగిత్యాల ప్రభుత్వ దవాఖాన తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. సాయక్కర్ బంధువు పరిమళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల, ఏప్రిల్ 29: ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని సీఐ వేణుగోపాల్ సూచించారు. జగిత్యాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు, డిఫెన్స్ పరీక్షల ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ, యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్న ఎర్త్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అబాకస్ నిపుణుడు గంగాధర్, ఎర్త్ ఫౌండేషన్ సభ్యులు ముద్రబోయిన రాజు, మంగళంపల్లి రాజు, ఆంజనేయులు, స్పెక్టమ్ ఇనిస్టిట్యూట్ ఎండీ నాగరాజు, ట్రైనర్ అనిల్ పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా కళాశాల వార్షికోత్సవం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 29: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు పేర్కొన్నారు. సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్‌కుమార్, చంద్రయ్య, డాక్టర్ వరప్రసాద్, ఎంఏ రహీమ్, సంగీతారాణి, డాక్టర్ వాసవి, కుమారి నీరజ, మల్లికార్జున్, జమున, విద్యార్థినులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

కోరుట్ల రూరల్: జోగన్‌పల్లిలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

కోరుట్ల రూరల్/కథలాపూర్, ఏప్రిల్ 29: కోరుట్ల మండలం జోగన్‌పల్లి, కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామాల్లో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. జోగన్‌పల్లిలో హెచ్ఎం జీవన్‌రెడ్డి, కార్యదర్శి ఎంఏ హకీం, ప్రజాప్రతినిధులు రాజనర్సయ్య, మహిపాల్‌రెడ్డి, అశోక్, గంగాధర్, రాజ్‌కుమార్, ఇప్పపెల్లిలో హెచ్ఎం పరశురాం, సీఆర్పీలు కృష్ణప్రసాద్, హన్మాండ్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

మారుతీనగర్, ఏప్రిల్ 29: మెట్‌పల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల 2011-12 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. రోజంతా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

వెల్గటూర్, ఏప్రిల్ 29: వానకాలం సీజన్‌లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ విత్తన, ఎరువుల దుకాణాదారులను హెచ్చరించారు. మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో మంగళవారం ఆయన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ, వానకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని సూచించారు. యూరియా, డీఏపీ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. స్టాక్ రికార్డులు, బిల్ బుక్‌లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏవో ఉన్నారు.

రెండో తేదీన వేతనాలు చెల్లించాలి

మెట్‌పల్లి టౌన్, ఏప్రిల్ 29: మెట్‌పల్లి మున్సిపల్‌లో పని చేసే కార్మికులకు ప్రతి నెలా రెండో తేదీన వేతనాలు చెల్లించాలని లేబర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, తదితరులున్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

కథలాపూర్, ఏప్రిల్ 29: తక్కళ్లపెల్లి గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి వేణుగోపాల్‌రావు తనిఖీ చేశారు. మండలంలో ఎన్ని పశువులకు టీకాలు వేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఇక్కడ పశు వైద్యాధికారులు దివ్యశ్రీ, శ్రీనివాస్ ఉన్నారు.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

కొడిమ్యాల, ఏప్రిల్ 29: తమ డిమాండ్లను నెరవేర్చాలని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం పదకొండో రోజు కొనసాగింది. కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్రిన్, సుల్తాన్, గౌతమి, స్వాతి, లత పాల్గొన్నారు.

జేఎన్టీయూ ప్రిన్సిపాల్‌గా విశ్వనాథరాజు

కొడిమ్యాల, ఏప్రిల్ 29: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విశ్వనాథరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ ప్రిన్సిపాల్‌గా ఈఈఈ విభాగాధిపతి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌కు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన వీడ్కోలు హంగామా

కోరుట్ల, ఏప్రిల్ 29: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల జూనియర్ విద్యార్థులు సీనియర్లకు 'విగమా-2025' పేరిట మంగళవారం స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథి కోరుట్ల సీఐ సురేశ్‌బాబు హాజరై మాట్లాడారు. అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కో-ఆపరేటివ్ బ్యాంక్ వాటాదారుల సమావేశం

కోరుట్ల, ఏప్రిల్ 29: పట్టణంలోని సీ ప్రభాకర్ భవనంలో మంగళవారం విశ్వాస్ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ ట్రిప్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్ వాటాదారుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కో-ఆపరేటివ్ బ్యాంక్ జిల్లా అధికారి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, బ్యాంక్ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాటాదారుల సంఘం చైర్మన్ విశ్వనాథం, వైస్ చైర్మన్ భూమయ్య, దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

కథలాపూర్, ఏప్రిల్ 29: కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరీశ్, ఆయిల్ పామ్ మండలాధికారి శ్రావణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పెంపుడు శునకానికి అంత్యక్రియలు

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 29: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన కైర రవి అనే యువకుడు పెంచుకుంటున్న శునకం మంగళవారం మృతిచెందింది. శునకానికి అంత్యక్రియలు నిర్వహించి, గ్రామ శివారులో ఖననం చేశారు.

పహల్గాం దాడిని ఖండిస్తూ నిరసన

రాయికల్, ఏప్రిల్ 29: పహల్గాంలో పర్యాటకులపై దాడిని ఖండిస్తూ మంగళవారం రాయికల్ బస్టాండ్‌లో యువత నిరసన తెలిపారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు.

ఏకరూప దుస్తుల తయారీ పరిశీలన

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 29: జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఏకరూప దుస్తుల తయారీ యూనిట్‌ను మంగళవారం ధరూర్‌లో నిర్మల్ జిల్లాకు చెందిన ఏపీఎం సుబాష్ పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, సీసీ విద్యాసాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగభవాని, వీవోఏ విజయ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలు సక్రమంగా నిర్వహించడం లేదు

సారంగాపూర్, ఏప్రిల్ 29: రేచపల్లి, లచ్చనాయక్ తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదని మంగళవారం గ్రామానికి చెందిన బొడుగం తిరుపతి రెడ్డితో పాటు పలువురు రైతులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సెంటర్లలో ధాన్యం సిరియల్ ప్రకారం తూకం వేయడం లేదని, భూమి చదును చేయలేదని, ప్యాడీ క్లీనర్లు, కనీసం సదుపాయాలు లేవని విన్నవించారు. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి వెంటనే సంబంధిత శాఖ పీడీతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు వసతులు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రాయికల్, ఏప్రిల్ 29: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన అభివృద్ధి పనులను ప్రారంభించారు. 60 మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షల 50 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే, 14 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. కిష్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి, ఏప్రిల్ 29: ధర్మపురి మండలం దమ్మన్నపేటకు చెందిన సర్గం శ్రీనివాస్ ఇటీవల దుబాయ్‌లో హత్యకు గురికాగా, బాధిత కుటుంబానికి మంగళవారం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. దాతల సహకారంతో రూ. 57 వేలు సేకరించి, శ్రీనివాస్ తల్లి పేరిట పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాండ్ పేపర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు, దాతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ఇల్లు పరిశీలన

పెగడపల్లి, ఏప్రిల్ 29: పెగడపల్లి మండలం నర్సింహునిపేటలో రెండు రోజుల క్రితం షార్ట్‌సర్క్యూట్‌తో ఆరెల్లి దుర్గయ్యకు చెందిన ఇల్లు దగ్ధమైంది. కాగా, మంగళవారం ఇంటిని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పరిశీలించారు. బాధితుడిని పరామర్శించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, తిరుపతి, కిషన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికకు సర్వే

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 29: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ మంగళవారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికకు సర్వే నిర్వహించారు. ఈ మేరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు గడ్డం వెంకటేశ్‌గౌడ్, సంగని శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

జగిత్యాల, ఏప్రిల్ 29: జగిత్యాలకు చెందిన సాందరికారి లహరి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 468 మార్కులతో స్టేట్ రెండో ర్యాంక్, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించింది. కాగా, లహరిని మంగళవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, నాయకులు ప్రవీణ్, వెంకటేశ్వర్ రావు, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మెట్‌పల్లి, ఏప్రిల్ 29: పట్టణంలోని శాస్త్రీ చౌక్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలించారు. ఆయా పత్రాలు లేని, హెల్మెట్ ధరించిన వాహనచోదకులకు జరిమాన విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశారు.

రాజకీయ కుట్రతోనే దాడి

కోరుట్ల, ఏప్రిల్ 29: రాజకీయ కుట్రతోనే తనపై కొందరు దాడి చేశారని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం అన్నారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో తనపై అకారణంగా దాడి చేశారని, సదరు వ్యక్తులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

పసుపు క్వింటాల్ @ రూ.13,288

మెట్‌పల్లి, ఏప్రిల్ 29: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు కాడి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 13,288, కనిష్ఠంగా రూ. 9,019 పలికింది. పసుపు గోళ గరిష్ఠంగా రూ. 12,521, కనిష్ఠంగా రూ. 8,111, చూర గరిష్ఠంగా రూ.10,388, కనిష్ఠంగా రూ. 8,888 పలికింది. ఈ రోజు 134 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేయగా, ఇప్పటి వరకు మార్కెట్‌లో 50,354 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేసినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఆర్డీవో

'నమస్తే' కథనానికి స్పందన

కొనుగోలు కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న డీఆర్డీవో రఘువరన్

కథలాపూర్, ఏప్రిల్ 29: కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీవో రఘువరన్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 29న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'భూషణరావుపేటలో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు' శీర్షికన కథనం ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు. డీఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ వినోద్, ఏపీఎం నరహరి కొనుగోలు కేంద్రానికి చేరుకొని నిర్వాహకులతో మాట్లాడారు. ఇతర గ్రామాల నుంచి హమాలీలను తెప్పించి తూకం వేయించాలని ఆదేశించారు. వెంటనే హమాలీలను తీసుకొచ్చి కొనుగోళ్లు ప్రారంభించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన

రాయికల్, ఏప్రిల్ 29: రాయికల్ పట్టణంలోని పద్మశాలీ కల్యాణ మండపం, భూపతిపూర్ గ్రామంలో మంగళవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించగా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏఎంసీ చైర్మన్లు మల్లారెడ్డి, రాజలింగం, రాజిరెడ్డి, ముత్యంరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 29: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సహకార సంఘం చైర్మన్ పత్తిరెడ్డి మైపాల్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధర్మారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దనేశ్వర్ రావు, రాజేశ్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 29: జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దశరథరెడ్డి గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, ఏప్రిల్ 29: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, అర్పల్లి, బట్టపల్లి, పోతారం, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏఈవో వెంకటేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

మేడిపల్లి, ఏప్రిల్ 29: క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని మాజీ సర్పంచ్ తేలు నరేశ్ అన్నారు. భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామంలో మంగళవారం ఆయన క్రీడాకారులక